[illegible]
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి-221

Telugu

[PRICE : Rs. 5.00
మూల్యము: రూ. 5.00

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण

**EXTRAORDINARY**

అసాధారణ

भाग XVI अनुभाग 1

**Part XVI Section 1**

భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित

**PUBLISHED BY AUTHORITY**

ప్రాధికారముతో ప్రచురింపబడమైనది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १ | नई दिल्ली | मंगलवार | ९ मार्च, १९९३ | १ फालगुन, १९१४ शक | खण्ड ८ |
| No. 1 | New Delhi | Tuesday | 9th March, 1993 | 1st Phalgun, 1914 Saka | Vol. 8 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | మంగళవారము | 9 మార్చి, 1993 | 1 ఫాల్గుణ, 1914 శక | సంపుటము 8 |

MINISTRY OF LAW AND JUSTICE

LEGISLATIVE DEPARTMENT

New Delhi, 4th February, 1993/12th Magha 1914 Saka

The translations in Telugu of the following, namely :-

(1) The Payment of Gratuity Act, 1972 (39 of 1972)
(2) The Prisoners Act, 1900 (3 of 1900)
(3) The Indian Treasure Trove Act, 1878 (6 of 1878); and
(4) The Land Acquisition Act, 1894 (1 of 1894) are hereby published under the authority the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

### (శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ, 4 ఫిబ్రవరి, 1993/12 మాఘ, 1914 శక

ఈ క్రింది చట్టములు అనగా :--

(1) ది పేమెంట్ ఆఫ్ గ్రాట్యూటీ యాక్టు, 1972 (1972 లోని 39వ చట్టము)

(2) ది ప్రిజనర్స్ యాక్టు, 1900 (1900 లోని 3వ చట్టము)

(3) ది ఇండియన్ ట్రెజర్ ట్రోవ్ యాక్టు, 1878 (1878 లోని 6వ చట్టము) మరియు

(4) ది ల్యాండ్ ఎక్విజిషన్ యాక్టు, 1894 (1894 లోని 1వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములు రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములు ఆ చట్టములకు ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ఖైదీల చట్టము, 1900

## (1900 లోని 3వ చట్టము)

(2 ఫిబ్రవరి, 1900)

న్యాయస్థాన ఉత్తరువు ద్వారా పరిరోధించబడిన ఖైదీలకు సంబంధించిన శాసనమును ఏకీకరించుటకైన చట్టము.

న్యాయస్థాన ఉత్తరువు ద్వారా పరిరోధించబడిన ఖైదీలకు సంబంధించిన శాసనమును ఏకీకరించుట ఉపయుక్తమైనందున, ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:-

### భాగము 1

### ప్రారంభిక

సంగ్రహనామము మరియు విస్తరణ.

1. (1) ఈ చట్టమును ఖైదీల చట్టము, 1900 అని పేర్కొనవచ్చును.

(2) ఇది 1956, నవంబరు 1వ తేదీకి అవ్యవహితపూర్వము భాగము "బి" రాజ్యములలో చేరియున్న రాజ్యక్షేత్రములకు తప్ప, యావద్భారత దేశమునకు విస్తరించును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో, విషయగతమైన లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,-

(ఎ) "న్యాయస్థానము" నందు కొరోనరు మరియు సివిలు, క్రిమినలు లేక రెవిన్యూ అధికారితను శాసనసమ్మతముగా వినియోగించుచున్న ఎవరేని అధికారి చేరియుండును;

(బి) "కారాగారము" నందు రాజ్యప్రభుత్వము సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా ఉపజైలుగా ప్రఖ్యానించిన ఏదేని స్థలము చేరియుండును;

(సి) "రాజ్యములు" అనగా ఈ చట్టము వర్తించునట్టి రాజ్యక్షేత్రములు అని అర్థము.

### భాగము 2

### సాధారణ

కారాగారముల బాధ్యతగల అధికారులు, తమ అభిరక్షలో ఉంచుకొనుటకు తగు రీతిగా పంపబడిన వ్యక్తులను నిరోధము నందుంచుట.

3. కారాగార బాధ్యతగల అధికారి, ఈ చట్టము క్రింద లేక ఇతర విధముగా తన అభిరక్షలో ఉంచుకొనుటకు ఏదేని న్యాయస్థానముచే ఏదేని రిట్టు, వారంటు లేక ఉత్తరువు యొక్క అత్యావశ్యకత ననుసరించి తగురీతిగ పంపబడిన వ్యక్తులందరిని స్వీకరించి, నిరోధమునందుంచవలెను. లేక అట్టి వ్యక్తిని తగు శాసనానుక్రమంలో ఉన్మోచించు వరకు లేక తొలగించు వరకు నిరోధమునందుంచవలెను.

కారాగారముల బాధ్యతగల అధికారులు, రిట్లు మొదలగు వాటిని అమలు పరచిన పిమ్మట, లేక ఉన్మోచన చేసిన పిమ్మట తిరిగి పంపుట.

4. కారాగార బాధ్యతగల అధికారి, విచారణకై పంపు వారంటు కానట్టి, ప్రె[illegible] చెప్పిన ప్రతియొక రిట్టు, ఉత్తరువు లేక వారంటును అమలుపరచిన పిమ్మట, లేక తద్వారా పంపబడిన వ్యక్తిని ఉన్మోచన చేసిన పిమ్మట, అది ఏ విధముగా అమలుపరచ బడినదో తెలుపుము లేక దానిని అమలుపరచకముందే తద్వారా పంపబడిన ఆ వ్యక్తి అభిరక్ష నుండి ఎందుకు ఉన్మోచన చేయబడినాడో తెలుపుచు దానిపై వ్రాసిన ఒక ధ్రువపత్రముతోపాటు ఆ రిట్టును, ఉత్తరువును లేక వారంటును జారీచేసిన లేక ఇచ్చిన న్యాయస్థానమునకు, దానిని తిరిగి పంపవలెను.

## భాగము 3

## ప్రెసిడెన్సీ పట్టణములలోని ఖైదీలు

వారంట్లు, మొదలగునవి పోలీసు అధికార్లకు పంపుట.

5. సాధారణ, అసాధారణ లేక ఇతర క్రిమినలు అధికారితను వినియోగించుచు ఉన్నత న్యాయస్థానము ఎవరేని వ్యక్తిని అరెస్టుచేయుట కొరకు జారీచేసిన ప్రతి రిట్టును లేక వారంటును అట్టి అధికారితా పరిధి స్థానిక హద్దులలోపలి ఎవరేని పోలీసు అధికారికి పంపవలెను మరియు దానిని అతడు అమలుపరచవలెను.

ప్రెసిడెన్సీ కారాగారములకు అధీక్షకులను నియమించుటకై రాజ్యప్రభుత్వము లకు అధికారము.

6. రాజ్య ప్రభుత్వము, ఈ భాగము క్రింద అధికారులను నియమించవచ్చును వారికి తమ అభిరక్షలో ఉంచుకొనుట కొరకు పంపబడిన ఖైదీలను స్వీకరించి, నిరోధమునందుంచుటకు ప్రాధికారముండును.

<u>విశదీకరణ</u>.- అట్లు నియమింపబడిన ఎవరేని అధికారి, అతని పదవీనామము, ఏదైనప్పటికినీ, ఇటు పిమ్మట "అధీక్షకుడు"గా పేర్కొనబడును.

ఉన్నత న్యాయ స్థానముచే కారావాసదండన లేక మరణదండన విధించబడిన వ్యక్తులను అప్పగించుట.

7. ఉన్నత న్యాయస్థానము తన ఆరంభిక క్రిమినలు అధికారితను వినియో గించుచు ఎవరేని వ్యక్తికి కారావాసదండన లేక మరణదండన విధించినయెడల, ఆ న్యాయస్థానము అతనిని తన వారంటుతో సహా అధీక్షకునికి అప్పగించబడునట్లు చేయవలెను, మరియు అట్టి వారంటును ఆ అధీక్షకుడు అమలుపరచవలెను; అమలు పరచిన మీదట దానిని ఉన్నత న్యాయస్థానమునకు తిరిగి పంపవలెను.

ఉన్నత న్యాయ స్థానముచే ద్వీపాంతరవాస దండన విధించబడిన వ్యక్తులను అప్ప గించుట.

8. ఉన్నత న్యాయస్థానము తన ఆరంభిక క్రిమినలు అధికారితను వినియో గించుచు ఎవరేని వ్యక్తికి ద్వీపాంతరవాస దండన విధించిన యెడల, ఆ న్యాయ స్థానము అతనిని మధ్యకాలీన అభిరక్ష కొరకు అధీక్షకునికి అప్పగించబడునట్లు చేయ వలెను. అట్లు అప్పగించబడినప్పటి నుండి అట్టి వ్యక్తి యొక్క ద్వీపాంతరవాసము ప్రారంభమైనట్లు భావించవలెను.

డిక్రీని అమలు పరచుటలో లేక న్యాయస్థాన ధిక్కారము కొరకు ఉన్నత న్యాయ స్థానముచే పంప బడిన వ్యక్తులను అప్పగించుట.

9. ఒక డిక్రీని అమలుపరచుటలో గాని, న్యాయస్థాన ధిక్కారము కొరకు గాని లేక ఏదేని ఇతర కారణము వలన గాని ఉన్నత న్యాయస్థానము ఎవరేని వ్యక్తిని పంపినయెడల, న్యాయస్థానము తన వారంటుతోపాటు ఆ వ్యక్తిని అధీక్షకునికి అప్పగించునట్లు చేయవలెను.

10. ఎవరేని వ్యక్తి శాంతియుతముగాను సత్ప్రవర్తనతోను మెలగుటకు హామీ ఈయలేక పోయినందులకు అతనికి ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కారావాస శిక్ష విధించిన యెడల, లేక అతడు కారాగారమునకు పంపబడినయెడల, ఆ మేజిస్ట్రేటు, తన వారంటుతోపాటు ఆ వ్యక్తిని అధీక్షకునికి అప్పగించబడునట్లు చేయవలెను. ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుచే శిక్ష విధింప బడిన వ్యక్తులను అప్పగించుట.

11. ఉన్నత న్యాయస్థానము తమ ఆరంభిక క్రిమినలు అధికారితను వినియోగించి విచారణ జరుపుట కొరకు మేజిస్ట్రేటుచే లేక జస్టిస్ ఆఫ్ ది పీస్‌చే పంపబడిన ప్రతి వ్యక్తిని, విచారణ కొరకు ఆ న్యాయస్థానము సమక్షమున హాజరుపరచవలెనని అధీక్షకుని ఆదేశించు వారంటుతోసహా అధీక్షకునికి అప్పగించవలెను. మరియు అధీక్షకుడు ఆచరణ సాధ్యమైనంతమేరకు వెంటనే అట్టి వ్యక్తిని శాసనానుసారముగా పర్యతేసికొనబడుట కొరకు వారంటుతోసహా ఆ న్యాయస్థాన సమక్షమునకు దాని క్రిమినలు సెషను వలె పంపవలెను. ఉన్నత న్యాయ స్థానముచే విచారణ జరుపుటకు పంపబడిన వ్యక్తులను అప్పగించుట.

12. ఉన్నత న్యాయస్థానము, సివిలు ప్రక్రియా స్మృతి (1882 లోని 14) యొక్క 350వ పరిచ్ఛేదము క్రింద దివాలా ప్రఖ్యానము కొరకైన ఏదేని దరఖాస్తును ఆకర్ణించు వరకు, సదరు స్మృతి యొక్క 349వ పరిచ్ఛేదములో ప్రతిభూతిపై విడుదల గురించిన నిబంధనలకు లోబడి, సంబంధిత నిర్ణీత ఋణస్థుని అధీక్షకునికి అప్పగించ బడునట్లు చేయవలెను, మరియు అధీక్షకుడు, సదరు నిర్ణీత ఋణస్థుణ్ణి ఉన్నత న్యాయస్థాన ఉత్తరువు ననుసరించి దాని సమక్షమునకు తేసికొనిపోవు నిమిత్తము ఉన్నత న్యాయస్థానపు అధికారికి తిరిగి అప్పగించు వరకు, లేక తగు శాసనానుక్రమంలో అతనిని విడుదలచేయు వరకు సురక్షితమైన అభిరక్షలో నిరోధించియుంచవలెను. సివిలు ప్రక్రియా స్మృతి 350వ పరిచ్ఛేదము క్రింద ఉన్నత న్యాయస్థానముచే దివాలా దరఖాస్తు ఆకర్ణింపబడు వరకు అభిరక్ష.

13. (1) ఆరంభిక సివిలు అధికారితను వినియోగించుచు ఉన్నత న్యాయస్థానము ఇచ్చిన రిట్టు, వారంటు లేక ఉత్తరువు ననుసరించియైనను లేక తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద లేక అనుశాసనము క్రింద ఏదేని ప్రెసిడెన్సీ పట్టణములో స్థాపించబడిన ఏదేని సివిలు న్యాయస్థానము యొక్క వారంటు ననుసరించియైనను లేక 5వ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన వారంటు ననుసరించియైనను అరెస్టుచేసిన ప్రతి వ్యక్తిని, ఆలస్యము చేయకుండా, ఆ రిట్టు, వారంటు లేక ఉత్తరువు ఏ న్యాయస్థానముచే లేక ఏ న్యాయస్థానపు న్యాయాధీశునిచే జారీచేయబడినదో, ఈయబడినదో లేక చేయబడినదో ఆ న్యాయస్థాన సమక్షమునకు లేక ఆ న్యాయస్థానపు న్యాయాధీశుని సమక్షమునకు, అపుడు సదరు న్యాయస్థానము లేక దాని న్యాయాధీశుడు ఆరంభిక అధికారితను వినియోగించుటకు ఆసీనమైయున్నపుడు, తేసికొనిరావలెను. ఉన్నత న్యాయ స్థానపు లేక ప్రెసిడెన్సీ పట్టణములో సివిలు న్యాయ స్థానపు వారంటు ననుసరించి అరెస్టుచేసిన వ్యక్తులను అప్పగించుట.

(2) సదరు న్యాయస్థానము లేక దాని న్యాయాధీశుడు ఆరంభిక అధికారితను వినియోగించుటకు ఆసీనముకానిచో, పైన తెలిపిన విధముగా అరెస్టు చేయబడిన వ్యక్తిని, సదరు న్యాయస్థానపు న్యాయాధీశుడు ఇతర విధముగా ఆదేశించిననే తప్ప, మధ్యకాలీన అభిరక్ష కొరకు అధీక్షకునికి అప్పగించవలెను, మరియు అట్టి వ్యక్తిని, శాసనానుసారముగా చర్యతేసికొనబడుట కొరకు, సదరు న్యాయస్థానము లేక దాని న్యాయాధీశుడు ఆరంభిక అధికారితను వినియోగించుటకు మరల ఆసీనమైనపుడు సదరు న్యాయస్థాన సమక్షమునకు లేక దాని న్యాయాధీశుని సమక్షమునకు తేసికొని రావలెను; అందు నిమిత్తము అవశ్యకమైన అన్ని ఉత్తరువులు చేయుటకు లేక వారంట్లు ఇచ్చుటకు సదరు న్యాయస్థానమునకు లేక న్యాయాధీశునకు అధికారము ఉండును.

## భాగము 4

## ప్రెసిడెన్సీ పట్టణముల వెలుపలి ఖైదీలు

ఈ భాగములో కారాగారములు, మొదలగు వాటిని గూర్చి చేసిన నిర్దేశములను సంస్కరణ పాఠశాలలను గూర్చి చేసిన నిర్దేశములుగా కూడ అన్వయించవలసి యుండుట.

14. ఈ భాగములో కారాగారములను, కారావాసమును లేక పరిరోధమును గూర్చి చేసిన అన్ని నిర్దేశములను, సంస్కరణ పాఠశాలలను లేక అందు నిరోధము నందుంచుటను గూర్చి చేసిన నిర్దేశములుగా కూడ అన్వయించవలెను.

కొన్ని న్యాయస్థానముల దండనోత్తరువులను అమలు పరచుటకు కారాగారముల బాధ్యతగల అధికారులకు అధికారము.

15. ప్రెసిడెన్సీ పట్టణముల వెలుపలి కారాగారముల బాధ్యతగల అధికారులు, ఎవరేని వ్యక్తి నిరోధము కొరకు ఈ క్రింద తెలిపిన న్యాయస్థానము లేక ట్రిబ్యునలు ఇచ్చిన లేక జారీచేసిన ఏదేని దండనోత్తరువును లేక ఉత్తరువును లేక వారంటును అమలుపరచవచ్చును, అవేవనగా:-

(ఎ) కేంద్ర ప్రభుత్వము యొక్క లేక ఏదేని రాజ్యప్రభుత్వము యొక్క లేక బర్మా ప్రభుత్వము యొక్క సాధారణ లేక ప్రత్యేక ప్రాధికారము క్రింద రాజ్యముల లోపల గాని వెలుపలగాని పనిచేయుచున్న ఏదేని న్యాయస్థానము లేక ట్రిబ్యునలు, లేక సంవిధాన ప్రారంభమునకు పూర్వము సమ్రాట్టు (హిజ్‌మెజెస్టీ) యొక్క లేక క్రౌన్ రిప్రజెంటేటివ్ యొక్క సాధారణ లేక ప్రత్యేక ప్రాధికారము క్రింద పనిచేయుచున్న ఏదేని న్యాయస్థానము లేక ట్రిబ్యునలు; లేక

(బి) 1950 జనవరి 26కు ముందు, ఇండియాలోని ఏదేని దేశీయ రాజ్యము లోని ఏదేని న్యాయస్థానము లేక ట్రిబ్యునలు-

(i) అధ్యక్షతవహించు న్యాయాధీశుడు, లేక ఆ న్యాయస్థానము లేక ట్రిబ్యునలులో ఇద్దరు లేక అంతకెక్కువ మంది న్యాయాధీశులున్నచో, వారిలో కనీసం ఒక న్యాయాధీశుడు అట్టి న్యాయాధీశుడుగా ఆసీనుడగుటకు, ఆ రాజ్యము లేక ఆ రాజ్యాధీశుడు లేక కేంద్ర ప్రభుత్వము లేక క్రౌన్ రిప్రజెంటేటివ్ ప్రాధికారమొసగిన క్రౌన్ అధికారి అయినచో, మరియు

(ii) ఏదేని అట్టి న్యాయస్థానముచే లేక ట్రిబ్యునలుచే దండన విధించబడిన వ్యక్తులను భారతదేశములోని ఏదేని ప్రావిన్సులో తీసికొనుటకు, నిరోధమునందుంచు టకు లేక కారావాసమునందుంచుటకు రాజ్యప్రభుత్వము సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా ప్రాధికార మొసగియున్నచో:

అయితే, సంబంధిత రాజ్యప్రభుత్వము యొక్క పూర్వ మంజూరీ లేకుండ బర్మాలోని ఏదేని న్యాయస్థానము లేక ట్రిబ్యునలు నిరోధము కొరకు ఇచ్చిన లేక జారీచేసిన ఏ దండనోత్తరువును గాని ఉత్తరువును గాని వారంటును గాని అమలు చేయరాదు.

(2) పైన పేర్కొనినట్టి ఇండియాలోని ఏదేని దేశీయ రాజ్యములోని న్యాయ స్థానము లేక ట్రిబ్యునలు క్రౌన్ యొక్క ఎవరేని అధికారి అంగీకారముతో తప్ప అమలుపరచజాలని దండనోత్తరువు ఇచ్చియుండి, అట్టి దండనోత్తరువును ఈ విషయములో ప్రత్యేకముగా ప్రాధికారమొసగిన ఎవరేని అట్టి అధికారి, దాని గుణాగుణములనుబట్టి పర్యాలోచన జరిపి దానిని ఖాయపరచినయెడల అట్టి దండ నోత్తరువును మరియు దాని ననుసరించి జారీ అయిన ఏదేని ఉత్తరువును లేక

వారంటును, కేంద్ర ప్రభుత్వము యొక్క లేక క్రౌన్ రిప్రజెంటేటివ్ యొక్క ప్రాధికారము క్రింద పనిచేయుచున్న న్యాయస్థానము లేక ట్రిబ్యునలు యొక్క దండనోత్తరువు, ఉత్తరువు లేక వారంటుగా భావించవలెను.

16. 15వ పరిచ్ఛేదములో నిర్దేశించినట్టి న్యాయస్థానము లేక ట్రిబ్యునలు యొక్క అధికారి ఆధికారిక సంతకము క్రింద ఇచ్చిన వారంటు, ఎవరేని వ్యక్తిని పరిరోధమునందుంచుటకు, లేక ఎవరేని వ్యక్తిని అతనిపై ఇచ్చిన దండనోత్తరువు ననుసరించి ద్వీపాంతరవాసమునకు పంపుటకు చాలినంత ప్రాధికారమై యుండును.

అట్టి న్యాయస్థానపు అధికారి యొక్క వారంటు చాలినంత ప్రాధికారమై యుండుట.

17. (1) కారాగారపు బాధ్యతగల అధికారికి ఈ భాగము క్రింద అమలు పరచుటకై పంపబడిన వారంటు లేక ఉత్తరువు యొక్క శాసనమాన్యతను గాని దండనోత్తరువు ఇచ్చి వారంటు లేక ఉత్తరువు జారీచేయుటకు దానిపై ఎవరి ఆధికారిక ముద్ర లేక సంతకము ఉన్నదో ఆ వ్యక్తి యొక్క సమర్థతను గాని ఆ అధికారి సందేహించినప్పుడు, ఆ కేసులో అతడు ఆ విషయమును ఆ రాజ్య ప్రభుత్వమునకు నిర్దేశించవలెను. ఆ కేసుపై ఆ ప్రభుత్వ ఉత్తరువు; అట్టి ఖైదీకి సంబంధించిన తదుపరి పరిష్కార చర్యలలో అతనికి మరియు ఇతర పట్టీలకు అధికారులందరికీ మార్గదర్శకముగా ఉండును.

కారాగారపు బాధ్యతగల అధికారి, ఈ భాగము క్రింద అమలుపరచుట కొరకు అతనికి పంపిన వారంటు యొక్క శాసన మాన్యతను సందేహించినప్పుడు ప్రక్రియ.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేసిన నిర్దేశము పెండింగులో ఉన్నప్పుడు, ఆ ఖైదీని వారంటులో గాని ఉత్తరువులో గాని నిర్దిష్టపరచబడినట్టి రీతిలో అట్టి నిర్బంధనలతో లేక దండన తగ్గింపులతో నిరోధమునందుంచవలెను.

18. (1) కేంద్ర ప్రభుత్వ ప్రాధికారముతో స్థాపించబడిన ఏదేని న్యాయ స్థానము, రాజ్యముల హద్దులకు వెలుపలి రాజ్యక్షేత్రములో, లేక దానికి సంబంధించి, అట్టి రాజ్యక్షేత్రములో కేంద్ర ప్రభుత్వమునకు గల అధికారితను వినియోగించుచు-

కొన్ని రాజ్యములలో సాధారణముగా అమలుపరచజాలని కొన్ని మరణ శిక్షలను అమలు పరచుట.

(ఎ) ఎవరేని వ్యక్తికి మరణదండన విధించినయెడల, మరియు

(బి) అట్టి రాజ్యక్షేత్రములో ఆ వ్యక్తిని పరిరోధము నందుంచుటకు సురక్షితమైన స్థలము లేదను కారణముగా లేక సభ్యముగను, మానవీయ రీతిలోను అతనిని ఉరితీయుటకు తగిన పరికరములు లేవను కారణముగా, అట్టి దండన రాజ్యములలో అమలుపరచవలెనను అభిప్రాయముతో ఆ దండనను అమలుపరచుట కొరకు రాజ్యములలో కారాగారపు బాధ్యతగల అధికారికి తమ వారంటును జారీచేసినయెడల,-

అట్టి అధికారి, ఆ వారంటును అందుకొనిన మీదట, దానిలో విహిత పరచినట్టి స్థలములో, ఆ వారంటు క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898 యొక్క 381వ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద జారీచేయబడిన వారంటు అయియుండిన ఎట్లో అట్లే, అన్ని విషయములలోను అదే రీతిగాను అవే షరతులకు లోబడియు అమలుపరచునట్లు చేయవలెను. 1898 లోని 5.

(2) పైన పేర్కొనిన విధముగా ఏవేని అట్టి వారంట్ల క్రింద దండనోత్తరువులను ఏయే కారాగారముల బాధ్యతగల అధికార్లు అమలుపరచవలెనో, ఆయా కారాగారములు, ప్రతి రాజ్యములోను, రాజ్యప్రభుత్వము సాధారణ లేక ఉత్తరువు ద్వారా ఆదేశించునట్టివై యుండును.

భాగము 5. రద్దు చేయడమైనది. 1949 లోని 17.

## భాగము 6

## ఖైదీలను తొలగించుట

ఈ భాగములో కారాగారములు మొదలగు వాటిని గూర్చి చేసిన నిర్దేశములను, సంస్కరణ పాఠశాలలను గూర్చి చేసిన నిర్దేశములుగా కూడ అన్వయించవలసి యుండుట.

28. ఈ భాగములో, కారాగారములను, లేక కారావాసము లేక పరిరోధమును గూర్చి చేసిన అన్ని నిర్దేశములను, సంస్కరణ పాఠశాలలను లేక అందు నిరోధమునందుంచుటను గూర్చి చేసిన నిర్దేశములుగా కూడ అన్వయించవలెను.

ఖైదీలను తొలగించుట.

29. (1) రాజ్యప్రభుత్వము, సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా,-

(ఎ) మరణదండనోత్తరువు క్రింద, లేక

(బి) కారావాస లేక ద్వీపాంతరవాస దండనోత్తరువు క్రింద లేక ఆ దండనకు బదులుగా; లేక

(సి) జుర్మానా చెల్లించనందుకు, లేక

(డి) శాంతియుతముగా మెలగుటకు లేక సత్ప్రవర్తన కలిగియుండుటకు హామీ ఈయనందుకు,-

కారాగారములో పరిరోధమునందున్న ఎవరేని ఖైదీని తొలగించి రాజ్యములోని ఏదేని ఇతర కారాగారమునకు పంపవచ్చును.

(2) రాజ్యప్రభుత్వ ఉత్తరువులకు లోబడి, దాని నియంత్రణ క్రింద, కారాగారముల ఇన్‌స్పెక్టరు-జనరలు, పైన పేర్కొనిన విధముగా రాజ్యములోని ఒక కారాగారములో పరిరోధమునందున్న ఎవరేని ఖైదీని తొలగించి రాజ్యములోని ఏదేని ఇతర కారాగారమునకు పంపుటకు అదే రీతిగా ఏర్పాటు చేయవచ్చును.

ఉన్మాద ఖైదీల విషయములో వ్యవహరించవలసిన పద్ధతి.

30. (1) ఏదేని న్యాయస్థానపు ఉత్తరువు లేక దండనోత్తరువు క్రింద నిరోధమునందుంచబడిన లేక కారావాసమునందుంచబడిన ఎవరేని వ్యక్తి మతిస్థిమితము లేనివాడని రాజ్యప్రభుత్వమునకు కాన్పించినచో, రాజ్యప్రభుత్వము, వారంటు ద్వారా ఆ వ్యక్తి మతిస్థిమితము లేనివాడని విశ్వసించుటకు గల కారణములను తెలుపుచు, ఆ వ్యక్తిని తొలగించి రాజ్యములోని ఏదేని ఉన్మాద చికిత్సాలయమునకు లేక సురక్షితాభిరక్ష కొరకైన ఇతర స్థలమునకు పంపవలెననియు అతనిని నిరోధించుటకు లేక కారావాసమునందుంచుటకు ఉత్తరువు చేయబడిన లేక దండనోత్తరువు ఈయబడిన కాలావధిలో మిగిలిన కాలము వరకు లేక ఆ కాలావధి ముగిసిన మీదట ఆ ఖైదీ లేక ఇతరుల భద్రత కొరకు అతనిని ఇంకను వైద్యపరమైన రక్షణ లేక చికిత్స కొరకు నిరోధించుట ఆవశ్యకమని వైద్య అధికారి ధ్రువీకరించినచో, శాసనానుసారము అతనిని ఉన్మోచించు వరకు, రాజ్యప్రభుత్వము ఆదేశించినట్లుగా అతనిని అక్కడ ఉంచి చికిత్స జరుపవలెననియు ఉత్తరువు చేయవచ్చును.

(2) ఆ ఖైదీకి మతిస్థిమితము చేకూరినదని రాజ్యప్రభుత్వమునకు కాన్పించినప్పుడు, అతనిని ఇంకను అభిరక్షయందుంచవలసియున్నచో, ఆ ఖైదీయొక్క

బాధ్యతగల వ్యక్తికి వారంటు పంపును, ఆ ఖైదీ ఏ కారాగారము నుండి తొలగించ బడినాడో ఆ కారాగారమునకు లేక రాజ్యములోని ఇతర కారాగారమునకు అతనిని తిరిగి పంపవచ్చును లేక ఆ ఖైదీని ఇక అభిరక్ష యందుంచవలసిన అక్కరలేనిచో అతనిని ఉన్మోచించవలెనని ఉత్తరువు చేయవచ్చును.

(3) లూనటిక్ అస్సైలమ్స్ యాక్టు, 1858 యొక్క 9వ పరిచ్ఛేదపు నిబంధనలు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఉన్మాద చికిత్సాలయములో పరిరోధము నందున్న ప్రతివ్యక్తికి,అతనిని నిరోధమునందు లేక కారావాసమునందు ఉంచుటకు ఉత్తరువు చేయబడిన లేక దండనోత్తరువు ఈయబడిన కాలావధి ముగిసిన పిమ్మట వర్తించును; మరియు ఆ ఉపపరిచ్ఛేదము క్రింద ఉన్మాద చికిత్సాలయములో ఆ ఖైదీ పరిరోధించ బడిన కాలమును అతడు అనుభవించవలెనని న్యాయస్థానముచే ఉత్తరువు చేయబడిన లేక దండనోత్తరువు ఈయబడిన నిరోధ లేక కారావాస కాలావధిలో భాగముగా గణించ వలెను. 1858 లోని 36.

(4) ఎవరేని ఖైదీని తొలగించి రాజ్యములోని ఏదేని ఉన్మాద చికిత్సాలయము నకు లేక సురక్షితాభిరక్ష కొరకై ఇతర స్థలమునకు పంపుటకై ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఉత్తరువు చేయుటకు రాజ్యప్రభుత్వమునకు సమర్ధతగల ఏ కేసులోనైనను, రాజ్యప్రభుత్వము, ఏదేని ఇతర రాజ్యము లోపల లేక ఈ చట్టము వర్తించని భారత దేశములోని ఏదేని భాగములోపల గల ఏదేని అట్టి చికిత్సాలయమునకు లేక స్థలము నకు, అట్టి ఇతర రాజ్య ప్రభుత్వముతో కరారు చేసికొని అతనిని పంపుటకై ఉత్తరువు చేయవచ్చును. మరియు ఉపపరిచ్ఛేదము (1) క్రింద తొలగించబడిన ఎవరేని ఖైదీ యొక్క అభిరక్ష, నిరోధము, తిరిగి పంపుట మరియు ఉన్మోచనకు సంబంధించినట్టి ఈ పరిచ్ఛేదపు నిబంధనలు, వాటిని వర్తింపజేయదగియున్నంతమేరకు, ఈ ఉపపరిచ్ఛేదము క్రింద తొలగించిన ఖైదీకి వర్తించును.

31. రద్దు చేయడమైనది. 1903 లోని 1.

## భాగము 7

## ద్వీపాంతరవాస దండనకు గురియైన వ్యక్తులు

32. (1) రాజ్యప్రభుత్వము, రాజ్యములోపల ద్వీపాంతరవాస దండనకు గురి యైన వ్యక్తులను ఏయే స్థలములకు పంపవలెనో నియతము చేయవచ్చును, మరియు రాజ్యప్రభుత్వము గాని ఈ విషయములో తగు విధముగా ప్రాధికార మొసగబడిన అధికారి గాని, ఇతర అపరాధము కొరకు అంతకు పూర్వమే ద్వీపాంతరవాస శిక్షను అనుభవించుచున్న వ్యక్తికి ద్వీపాంతరవాస దండన విధించబడినప్పుడు తప్ప, ఆ విధముగా నియతము చేయబడిన స్థలములకు అట్టి వ్యక్తులను పంపుటకు ఉత్తరువులు ఈయవచ్చును. ద్వీపాంతరవాస దండనకు గురియైన వ్యక్తుల నిరోధము కొరకు స్థలములను నియతముచేయుట మరియు వారిని అచ్చటికి పంపుట.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద రాజ్యములలోపల స్థలములను నియతము చేయుటకు, మరియు ద్వీపాంతరవాస దండనకు గురియైన వ్యక్తులను అచటికి పంపుటకై ఉత్తరువు చేయుటకు రాజ్యప్రభుత్వమునకు సమర్ధతగల ఏ కేసులో నైనను, రాజ్యప్రభుత్వము ఏదేని ఇతర రాజ్యములోని అట్టి స్థలములను

ఆ రాజ్యప్రభుత్వముతో కరారు చేసికొని నియతము చేయవచ్చును, మరియు అటువంటి కరారు ద్వారా అట్టి వ్యక్తులను ఆ స్థలములకు పంపుటకు ఉత్తరువుల నేయవచ్చును లేక అట్టి ఉత్తరువుల నిచ్చుటకు ఎవరేని అధికారికి తగిన ప్రాధికార మొసగవచ్చును.

భాగము 8

## ఖైదీలను ఉన్మోచన చేయుట

క్షమింపబడుటకు సిఫారసు చేయ బడిన ఖైదీని ఉన్నత న్యాయ స్థానము యొక్క ఉత్తరువు ద్వారా ముచ్చిలకప్పై విడుదలచేయుట.

33. ఏదేని ఉన్నత న్యాయస్థానము, ఎవరేని ఖైదీని షరతురహితముగ క్షమించుటకు ప్రభుత్వమునకు తాము సిఫారసు చేసిన ఏ కేసులోనైనను, ఆ ఖైదీని అతని స్వంత ముచ్చిలకప్పై విడుదల చేయుటకు అనుమతించవచ్చును.

భాగము 9

## ఖైదీల హాజరును కోరుటకు మరియు వారి సాక్ష్యమును తీసికొనుటకు నిబంధనలు

1955లో 32. 34–52. ఖైదీల (న్యాయస్థానములలో హాజరీ) చట్టము, 1955 యొక్క పరిచ్ఛేదము 10 ద్వారా రద్దు చేయడమైనది.

1914లో 10. 53. (రద్దులు) రద్దు మరియు సవరణ చేయు చట్టము, 1914 యొక్క పరిచ్ఛేదము 3 మరియు అనుసూచి II ద్వారా రద్దు చేయడమైనది.

1955లో 32. (మొదటి అనుసూచి) ఖైదీల (న్యాయస్థానములలో హాజరీ) చట్టము, 1955 యొక్క పరిచ్ఛేదము 10 ద్వారా రద్దు చేయడమైనది.

(రెండవ అనుసూచి) x x x x x x x x

1914లో 10. (మూడవ అనుసూచి) రద్దు మరియు సవరణ చేయు చట్టము, 1914 యొక్క పరిచ్ఛేదము 3 మరియు అనుసూచి II ద్వారా రద్దు చేయడమైనది.